# కొత్తకొండ వీరన్న ఆలయంలో వైభవంగా త్రిశూల స్నానం





**నేడు జాతర ఉత్సవాలలో ముఖ్య ఘట్టమైన అగ్నిగుండాలు**

**సాయంత్రం భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి గ్రామ పర్యటన**

**నేటితో ముగియనున్న జాతర బ్రహ్మోత్సవాలు**

**భీమదేవరపల్లి/జనవరి17, (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పవిత్ర పుష్కరిణిలో త్రిశూల స్నానం వైభవంగా నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలో రుద్ర సహిత చండీ హోమం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంటప పూజ, మహా పూర్ణాహుతి, కలశ ఉద్యాపన, అవబృత స్నానం, త్రిశూల స్నానం, హోమాలు, హారతి, మంత్రపుష్పం, అభిషేకాలు చేసారు. స్వామివారి మాడవీధుల్లో అష్ట భైరవార్చన, బలిహరణ నిర్వహించి ప్రస్తాయం చేసి స్వామివారి ఖడ్గాలు శూలాలతో పవిత్ర కోనేరుకు చేరుకుని పుష్కరార్చన చేశారు అనంతరం కోనేరులో భక్తులందరూ పుణ్య స్నానాలు గావించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కిషన్





రావు ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ మంత్రోచ్ఛరణల నడుమ త్రిశూల స్నానం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. త్రిశూల స్నానం చేయడం వలన శారీరక రుగ్మతలు, తెలియక చేసిన దోషాలు తొలగిపోతాయని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అర్చకులు తెలిపారు. నేడు తెల్లవారు జామున బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహిస్తారు.






## సత్తుపల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు....

**సత్తుపల్లి/జనవరి17(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మున్సిపాలిటీ మొత్తం 23వార్డులకు రిజర్వేషన్లు ఖరారైనవి. రిజర్వేషన్ వారీగా ఎస్టి జనరల్ కు 9 వ వార్డు కేటాయించారు. ఎస్సీ జనరల్ కు 10,16 వార్డులు, ఎస్సీ మహిళ కు 12 వ వార్డు, బీసీ జనరల్ కు 4,5,15,20 వార్డులు, బీసీ మహిళ 13,22,23 వార్డులు కేటాయించారు. జనరల్ మహిళ కు 2,3,6,7,17,18,19 వార్డులు, అన్ రిజర్వుడు గా 1,8,11,14,21 వార్డులు కేటాయించారు.ఖమ్మం,భద్రాద్రి మున్సిపల్ చైర్మన్ల రిజర్వేషన్లు ఈ విధంగా...!ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లాలో మున్సిపాలిటీ చైర్మన్ల రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేసారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ జనరల్ గా, ఖమ్మం కార్పొరేషన్ జనరల్ మహిళ,అశ్వారావుపేట మున్సిపాలిటీ జనరల్ మహిళ, ఇల్లెందు బీసీ మహిళ,కల్లూరు ఎస్టీ జనరల్,మధిర జనరల్ మహిళ,వైరా మున్సిపాలిటీ జనరల్ మహిళ,సత్తుపల్లి మున్సిపాలిటీ జనరల్ మహిళ, ఎదులపురం ఎస్సీ మహిళ కు కేటాయించారు. ఈ సారి చైర్మన్ల గా ఎక్కువ మంది మహిళ లే ఉండటం విశేషం.ద

## యువత క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సిఎం కప్ పోటీలు



**రాయపర్తి/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** యువకుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సిఎం కప్ పోటీలు దోహదపడతాయని ఎంపీడీవో కిషన్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్ స్టాండ్ వరకు సీఎం కప్ ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని యువకులకు పిలుపునిచ్చారు. మొదటగా గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి,మండల స్థాయిలో, నియోజకవర్గస్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేందర్,ఎంఈఓ శ్రీనివాస్,హెచ్ఎం కృష్ణమూర్తి,సీనియర్ పిడిలు కొమ్ము శ్రీనివాస్,సమ్మయ్య,నరేష్, రమేష్,అన్వర్,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నాగరాజు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్దగోని నాగరాజు ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,రెంటాలా గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి,భూక్య సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, రాయపర్తి గ్రామ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,చెడుపాక వెంకట్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**- ఎస్ ఐ ముత్యం రాజేందర్.**



**రాయపర్తి/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్ ఐ ముత్యం రాజేందర్ అన్నారు.శనివారం మండలంలోని కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యం రాజేందర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ఉపయోగించి ద్విచక్ర వాహనం నడపాలని అన్నారు.ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపినట్లైతే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాలను తెలుపాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత,ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఆచార్య, సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్ శ్రీదేవి స్వామి, భోజ్యా నాయక్, శివకృష్ణ, అనితారాణి, రాజు,రమ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం**




**భీమదేవరపల్లి/జనవరి17 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో సీఎం కప్ 2025 క్రీడలు జనవరి 17వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు శనివారం భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనే గ్రామీణా క్రీడాకారులు వారి వారి విభాగాలలో,గ్రామ పంచాయితీ, మండల, నియోజక వర్గం, జిల్లా స్థాయిలో పాల్గొనే అభ్యర్థులు తమ పేర్లను నమోదు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం రోజు నుంచి మొదలైనట్లు తెలిపారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, ఫోటోతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వెబ్ సైట్ రిజిస్ట్రేషన్ లింక్ అందుబాటులో ఉందని తెలియజేసారు..

## గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రశంసా పత్రాలు

**అందజేసిన ఏఈ పగిడిముంతల శంకర్**



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి17 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలో విద్యుత్ అధికారులఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఈ ఆపరేషన్ (ఎన్పిడిసిఎల్) ఘనపూర్ టౌన్ పగిడి ముంతల శంకర్ హాజరై స్టేషన్ ఘనపూర్ లో గృహజ్యోతి (ఉచిత విద్యు త్) లబ్ధిదారులకు శుభాకాంక్షల పత్రాల పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంతో పాటు మండలపరిధిలో శనివారం గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన గృహజ్యోతి పథకం అమలవుతున్న ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు వ్యవసాయ విద్యుత్ వినియోగ దారులకు నూత న సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే స్తూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం శనివారం టౌన్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి సంక్రాంత్రి శుభాకాంక్షల కరపత్రాలను అందజేయ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి యాదగిరి,లైన్మెన్ వాసం శ్రీధర్, మొహమ్మద్ అన్వర్ పాషా, యుగేందర్, అసిస్టెంట్ లైన్మెన్ ఊరడి నాగరాజు,అన్మ్యాండ్ వర్కర్ రాజు,స్పాట్బిల్ రీడర్ సింగపురం కుమా ర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీ.ఎస్.ఆర్





**భూపాలపల్లి/జనవరి17 (జర్నలిస్ట్ వార్త);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజు నగర్ లో శనివారం సంఘమిత్ర వాలంటరీ ఆర్గనైజేషన్ నేతృత్వంలో డాక్టర్ అరికిల్ల మనోహర్ శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డి అడిక్షన్ (మాదకద్రవ్యములో మద్యపాన వ్యసన విముక్తి) కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు మద్యపానానికి , మత్తుకు బానిసలు కావద్దని మత్తు జీవితాలను చిన్న భిన్నం చేస్తుందని తెలిపారు. అలాంటివారు ఈ డి అడిక్షన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని తమ వ్యసనాలను అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రాజబాపు , డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, స్థానిక నాయకులు అప్పం కిషన్, రామ్ నేను రవీందర్ తోట రంజిత్ , సంఘమిత్ర వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ మేనేజర్ సుంకరి సునీల్, డాక్టర్ టి వినోద్, డాక్టర్ అక్షయ్, కోఆర్డినేటర్స్ డి రాజయ్య, రమేష్, సైకాలజిస్ట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడే లక్ష్యం



**రాయపర్తి/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యం అని ఎస్ఈ గౌతమ్ రెడ్డి అన్నారు.మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యుత్ వినియోగదారులు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఈ దానయ్య,శ్రీధర్,సబ్ ఇంజనీర్ విక్రమ్,రవీందర్, సారయ్య, రవి,రవీందర్, రమేష్ ప్రభాకర్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**రాయపర్తి/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలి కుమార్,వెంకన్న తల్లి నాలి సుగుణమ్మ,కోలన్ పల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి జగన్నాథం,వంగాల రాములు ఇటీవల అనారోగ్యాలతో శనివారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ ఛైర్మెన్ టి ఎం కృష్ణమాచార్యులు,సర్పంచ్ లు పెద్దగొని నాగరాజు, వంగాల ఎల్లమ్మయాకయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మందాటి సుదర్శన్ రెడ్డి,భూక్యా సమ్మయ్య,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ రాయపర్తి టౌన్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,భాస్కర్,చెడుపాక వెంకట్, నేతావత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

